# జనరల్ స్టడీస్

## ఇండియన్ ఎకానమీ

### ఆర్థిక వృద్ధి – ఆర్థికాభివృద్ధి

★ ఆర్థిక వృద్ధి, ఆర్థికాభివృద్ధి మధ్య స్పష్టమైన తేడాను తెలిపింది – హిక్స్, షుంపీటర్

★ దీర్ఘకాలంలో తలసరి వాస్తవిక స్థూల జాతీయ ఉత్పత్తిలో పెరుగుదలను తెలిపేది – ఆర్థిక వృద్ధి *(Economic Growth)*

★ దేశంలో వస్తు సేవల ఉత్పత్తిలో పెరుగుదలను తెలిపేది – ఆర్థిక వృద్ధి

★ ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి పెరుగుదలతోపాటు వ్యవస్థాపూర్వక, సాంకేతిక, సాంఘిక, ఆర్థిక మార్పులను తెలిపేది – ఆర్థికాభివృద్ధి *(Economic Development)*

★ "సాంఘిక, ఆర్థిక వ్యవస్థ కింది స్థాయి నుంచి పై స్థాయిని చేరుకోవడమే ఆర్థికాభివృద్ధి" – గున్నార్ మిర్డాల్

★ "ఆధునికీకరణ ఆదర్శాలు సాధించడమే ఆర్థికాభివృద్ధి" – సి.ఇ.బ్లాక్

★ "బహుముఖమైన అభివృద్ధి ప్రక్రియ ఆర్థికాభివృద్ధి" – మైఖేల్ పి.తొడారో

**ఆర్థికాభివృద్ధిని మాపనం చేసే విధానాల్లో ముఖ్యమైనవి:**

1) వాస్తవిక స్థూల జాతీయ ఉత్పత్తి (GNP)
2) తలసరి ఆదాయం (PCI)
3) భౌతిక జీవన ప్రమాణ సూచి (PQLI)
4) మానవాభివృద్ధి సూచిక (HDI)

**వాస్తవిక స్థూల జాతీయ ఉత్పత్తిని లెక్కించే సూత్రం:**

$$\frac{\text{మార్కెట్ ధరల్లో స్థూల జాతీయ ఉత్పత్తి}}{\text{ప్రస్తుత సంవత్సర ధరల సూచి}} \times 100$$

★ ప్రస్తుత సంవత్సర ధరలతో లెక్కించగా వచ్చే జాతీయ ఆదాయాన్ని మార్కెట్ ధరల్లో జాతీయాదాయం అంటారు.

★ ఆధార సంవత్సరం ఆధారంగా జాతీయోత్పత్తిని లెక్కించగా వచ్చేదాన్ని వాస్తవిక జాతీయాదాయం అంటారు.

**ప్రస్తుత సంవత్సర ధరల సూచిని లెక్కించడానికి సూత్రం:**

$$\frac{\text{ప్రస్తుత ధరలు}}{\text{ఆధార సంవత్సర ధరలు}} \times 100$$

★ స్థూల జాతీయ ఉత్పత్తి నుంచి తరుగుదలను మినహాయించగా వచ్చేది – నికర జాతీయ ఉత్పత్తి

★ జాతీయాదాయాన్ని జనాభాతో భాగిస్తే వచ్చేది – తలసరి ఆదాయం

**తలసరి ఆదాయాన్ని లెక్కించే సూత్రం:**

$$\frac{\text{జాతీయాదాయం}}{\text{జనాభా}}$$

**వాస్తవిక తలసరి ఆదాయాన్ని తెలిపే సూత్రం:**

$$\frac{\text{వాస్తవిక జాతీయాదాయం}}{\text{జనాభా}}$$

★ భౌతిక జీవన ప్రమాణ సూచిని నిర్మించింది – మోరిస్ *(1979)*

★ భౌతిక జీవన ప్రమాణ సూచిని (PQLI) నిర్మించడానికి



R-9-6-15

1) ఆయుర్దాయం 2) అక్షరాస్యత 3) శిశు మరణాలను పరిగణనలోకి తీసుకుంటారు.

★ నికర ఆర్థిక సంక్షేమ సూచిని 'నికర ఆర్థిక సంక్షేమం'గా మార్చింది – శామ్యూల్‌సన్

★ మానవాభివృద్ధి సూచికను మహబూబ్-ఉల్-హక్ ఆధ్వర్యంలో UNDP రూపొందించింది.

★ మానవాభివృద్ధి సూచి ప్రారంభమైన సంవత్సరం – *1990*

★ పరిమాణాత్మక మార్పును తెలిపేది – ఆర్థిక వృద్ధి

★ ఆదాయం, సంపద పంపిణీని తెలిపేది – ఆర్థికాభివృద్ధి

★ అభివృద్ధి చెందిన దేశాలకు సంబంధించిన భావన – ఆర్థిక వృద్ధి

★ అభివృద్ధి చెందుతున్న దేశాలకు సంబంధించిన భావన – ఆర్థికాభివృద్ధి

**ఆర్థికాభివృద్ధిని ప్రభావితం చేసే ఆర్థిక అంశాలు:**

1) మూలధనం 2) విక్రయం కాగల మిగులు 3) వ్యాపారం

★ అభివృద్ధి చెందాలనే కోరిక ఆర్థికాభివృద్ధికి దారి తీస్తుంది అని తెలిపింది – *రిచర్డ్ టి. గిల్*

★ ఆర్థిక వ్యవస్థలో సంస్థాగత, వ్యవస్థాపరమైన మార్పులను తెలిపేది – ఆర్థికాభివృద్ధి

★ వ్యక్తి శారీరక మార్పులతో పోల్చే భావన – ఆర్థిక వృద్ధి

★ వ్యక్తి శారీరక, మానసిక మార్పులతో పోల్చే భావన – ఆర్థికాభివృద్ధి

**ఆర్థికాభివృద్ధికి ప్రధాన అవరోధాలు:** నిరుద్యోగం, పేదరికం, ఆదాయ అసమానతలు, అవస్థాపన సౌకర్యాల కొరత, నిరక్షరాస్యత

**అభివృద్ధి చెందిన దేశాల లక్షణాలు:** ఎక్కువ తలసరి ఆదాయం, వ్యవసాయేతర రంగాలకు ప్రాధాన్యం, అధిక మూలధనం, నవీన సాంకేతిక పరిజ్ఞానం, అల్ప నిరుద్యోగం, సగటు జీవన ప్రమాణస్థాయి ఎక్కువ.

**అభివృద్ధి చెందుతున్న దేశాల లక్షణాలు:** అల్ప తలసరి ఆదాయం, పేదరికం, నిరుద్యోగం, మూలధనం కొరత, నిరక్షరాస్యత, అధిక జనాభా, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యం, సహజ వనరుల అల్ప వినియోగం, అల్ప జీవనస్థాయి, అల్ప పారిశ్రామికీకరణ.

★ సుస్థిరాభివృద్ధి/ కొనసాగించే అభివృద్ధి (సస్టెయినబుల్ డెవలప్‌మెంట్) అనే భావనను మొదట వాడింది - ప్రపంచ పర్యావరణ అభివృద్ధి కమిషన్

★ సుస్థిరాభివృద్ధికి నిర్వచనం తెలిపింది – *బ్రట్‌లాండ్ కమిషన్ (1987)*

★ మానవ పేదరికం సూచి – I ను ప్రవేశపెట్టిన సంవత్సరం – *1997*

★ మానవ పేదరికం సూచి – II ను ప్రవేశపెట్టిన సంవత్సరం – *1998*

★ మూలధన సంచయనం ఆగిపోయి, లాభాలు శూన్యంగా మారే స్థితిని స్తబ్దతా స్థితి (Stationary State) అంటారు.

★ పర్యావరణం, సమాజం, ఆర్థిక వ్యవస్థ సమతౌల్యం సాధిస్తూ వృద్ధి కొనసాగించాలనే భావనను తెలిపేది – సుస్థిరాభివృద్ధి

★ అన్ని రంగాలు (వ్యవసాయ, పారిశ్రామిక, సేవా), అన్ని వర్గాలు (ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు) సమష్టిగా అభివృద్ధి చెందాలనే భావనను తెలిపేది – సమ్మిళిత వృద్ధి

## అభివృద్ధి వ్యూహాలు — సిద్ధాంతాలు

★ కార్ల్ మార్క్స్ ఆర్థికాభివృద్ధి దశలను చారిత్రక గతితార్కిక వాదం ఆధారంగా విశ్లేషించాడు.

★ 'పారిశ్రామిక రిజర్వ్ దళం' అనే భావనను తెలిపింది – కార్ల్ మార్క్స్

★ శ్రామిక దోపిడీ/ లాభాల రేటు/ మిగులు విలువ భావనలను తెలిపింది – కార్ల్ మార్క్స్

★ $OCC = \frac{C}{C} + V$ (OCC = Organic Compsosition of Capital)

★ లాభాల రేటును తెలిపే సమీకరణం $= \frac{S}{S} + V$

★ 'నవకల్పనలు' అనే భావనను తెలిపింది – షుంపీటర్

★ 'ద థియరీ ఆఫ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్' గ్రంథ రచయిత – షుంపీటర్

★ శ్రామిక దోపిడీ రేటుకు మార్క్స్ తెలిపిన సమీకరణం $= \frac{S}{V}$

★ మిగులు, వేతనాలకు మధ్య నిష్పత్తిని తెలిపేది – శ్రామిక దోపిడీ రేటు

★ స్థిర మూలధనం, చర మూలధనానికి మధ్య నిష్పత్తిని తెలిపేది – ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ క్యాపిటల్ *(OCC).*

★ మిగులు విలువకు, స్థిర, చర మూలధన మొత్తాలకు మధ్య ఉన్న నిష్పత్తిని తెలిపేది - లాభాల రేటు

★ మార్క్స్ విశ్లేషణ పెట్టుబడిదారీ విధానంలో ఉత్పత్తి క్రియలకు ప్రాధాన్యం ఇచ్చింది.

★ రోస్టోవ్ వృద్ధి దశల్లో ముఖ్యమైంది – ప్లవన దశ *(Take - off stage)*

★ రోస్టోవ్ ఆర్థికాభివృద్ధి ప్రక్రియకు ఆధారం – చారిత్రక దృక్పథం

**రోస్టోవ్ వృద్ధి దశలు:**

1) సంప్రదాయ దశ  2) ప్లవన దశకు ముందు దశ  3) ప్లవన దశ

4) పరిపక్వతకు గమనం  5) భారీ వినియోగ దశ

★ బ్రిటన్‌లో ప్లవన దశ వచ్చిన సమయం 1783 – 1802.

★ భారత్, చైనా 1952 లో ప్లవన దశకు చేరుకున్నాయి.

★ అన్ని రంగాలు, పరిశ్రమల్లో ఒకేసారి పెట్టుబడులు పెట్టి వృద్ధి చేయాలని తెలిపే భావన – సంతులిత వృద్ధి సిద్ధాంతం

★ సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని తెలిపింది – నర్క్స్, రోడాన్, లూయిస్

★ సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని అభివృద్ధి చేసింది – రాగ్నర్ నర్క్స్

★ 'పేదరికం విష వలయాలు' అనే భావనను తెలిపింది – రాగ్నర్ నర్క్స్

★ నర్క్స్ పేదరికం విష వలయాలను డిమాండ్, సప్లయిల ఆధారంగా వివరించాడు.

★ నర్క్స్ సంతులిత వృద్ధి సిద్ధాంతానికి ఆధారం – రోడాన్ అవిభాజ్యత సిద్ధాంతంలోని పరిమిత మార్కెట్ వ్యవస్థ, జె.బి.సే మార్కెట్ సూత్రం.

★ పేదరికం విషవలయాల తొలగింపుకి భారీ పెట్టుబడులు అవసరమని తెలిపేది – సంతులిత వృద్ధి సిద్ధాంతం

★ విషవలయానికి సప్లయి వైపు కారణం – అల్ప పొదుపు

★ విష వలయానికి డిమాండ్ వైపు కారణం – అల్ప డిమాండ్

★ సంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని విమర్శించిన వారు – హిర్ష్‌మన్, కురిహర, సింగర్

★ అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని తెలిపింది – హిర్ష్‌మన్, స్ట్రీటన్, సింగర్

★ అసంతులిత వృద్ధి సిద్ధాంతాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసింది – హిర్ష్‌మన్

**సాంఘిక వ్యవస్థాపన మూలధనం/ పెట్టుబడులు (SOC):**

రవాణా, విద్యుత్, శాంతి భద్రతలు, ప్రజారోగ్యం, విద్యా రంగాల వృద్ధి కోసం చేసేవి.

★ ప్రత్యక్ష ఉత్పత్తి కార్యక్రమాలు వినియోగ మూలధన వస్తూత్పత్తికి చెందినవి.

**అభివృద్ధి జరగడానికి అసంతులిత వృద్ధి సిద్ధాంతం ఎంపిక చేసిన మార్గాలు:**

1) SOC కొరత ద్వారా

2) SOC అధిక పెట్టుబడుల ద్వారా

★ ముందు, వెనుక అనుబంధాల గురించి తెలిపింది – హిర్ష్‌మన్

★ అసంతులిత వృద్ధి సిద్ధాంతం ఎక్కడ, ఎంత మోతాదులో అసంతులితం చేయాలో తెలపలేదని విమర్శించింది – పాల్ స్ట్రీటన్

**హరడ్ తెలిపిన వృద్ధి రేట్లు:**

1) వాస్తవిక వృద్ధి రేటు $= G$

2) వారెంటెడ్ వృద్ధి రేటు $= G_W$

3) సహజ వృద్ధి రేటు $= G_N$

★ కనీస కృషి పెట్టుబడి సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది – లెబాన్‌స్టైయిన్

★ జనాభా కంటే పెట్టుబడులు బలంగా, కనీస పరిమాణంలో ఉండాలని తెలిపే సిద్ధాంతం – కనీస కృషి సిద్ధాంతం

★ పెద్ద ఊపు సిద్ధాంతాన్ని (Big Push Theory) ప్రతిపాదించింది – రోడాన్

★ రోడాన్ ప్రాధాన్యం ఇచ్చిన ఆదాలు – బహిర్గత ఆదాలు

★ భారీ పెట్టుబడుల ద్వారా ఆర్థిక వ్యవస్థ వేగం పెంచాలని తెలిపే సిద్ధాంతం – బిగ్ పుష్ సిద్ధాంతం

★ అపరిమిత శ్రామిక సప్లయిని ప్రతిపాదించింది – ఆర్థర్ లూయిస్

★ జీవనాధార రంగంలో మిగులు శ్రామికులను పెట్టుబడిదారీ రంగంలో వినియోగించి, అభివృద్ధి చెందొచ్చని తెలిపేది – అపరిమిత శ్రామిక సప్లయి నమూనా

★ "Economic Development with Unlimited Supplies of Labour" అనే గ్రంథాన్ని రచించింది – ఆర్థర్ లూయిస్

★ విస్తరణ, వెనుకబాటు ప్రభావాల గురించి తెలిపింది – గున్నార్ మిర్డాల్

★ ఒక ప్రాంత వృద్ధి మరొక ప్రాంతాన్ని అభివృద్ధి చేసే ప్రభావం – విస్తరణ ప్రభావం

★ ఒక ప్రాంత వృద్ధి మరొక ప్రాంతాన్ని వెనుకబాటుకు గురిచేసే ప్రభావం – వెనుకబాటు ప్రభావం

★ గున్నార్ మిర్డాల్ అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ, ప్రాంతీయ వెనుకబాటుకు కారణం – విస్తరణ, వెనుకబాటు ప్రభావాలు

★ "అల్పస్థాయి సమతుల్య స్తంభన" అనే భావనను తెలిపింది – ఆర్.ఆర్. నెల్సన్

★ వివిధ ఉత్పత్తి పద్ధతుల నుంచి అనువైన ఒక ఉత్పత్తి పద్ధతిని ఎంపిక చేసుకోవడాన్ని 'ఉత్పత్తి పద్ధతుల ఎంపిక' అంటారు.

★ ఉత్పత్తి పద్ధతుల ఎంపికకు ప్రధాన ఆధారం – వాటి ఉత్పత్తి వ్యయాలు కనిష్ఠంగా ఉండటం.

★ శ్రామికుల ఆధారంగా వస్తూత్పత్తి చేసే ప్రక్రియ – శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి

★ అభివృద్ధి చెందుతున్న దేశాలు శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేసుకోవాలని ప్రతిపాదించింది – నర్క్స్, లూయిస్, మేయర్, బాల్డ్‌విన్, కిండల్ బర్జర్

★ ఆధునిక సాంకేతిక వినియోగం ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుందని తెలిపింది – గ్యాలెన్‌సన్, లెబాన్‌స్టైయిన్

**శ్రమ సాంద్రత ఉత్పత్తి పద్ధతి .....**

✪ ద్రవ్యోల్బణాన్ని నివారిస్తుంది

✪ ఉపాధి, ఉద్యోగితలను పెంచుతుంది

✪ విదేశీ మారకద్రవ్యాన్ని ఆదా చేస్తుంది

✪ ముందు వెనుక అనుబంధాలుండవు

✪ దీర్ఘకాల అభివృద్ధికి దోహదం చేయదు

✪ మూలధన సంచయనానికి తోడ్పడదు

**మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతి...**

✪ మూలధనం ఆధారంగా వస్తూత్పత్తి చేయడం

✪ జీవన ప్రమాణ స్థాయి, శ్రామిక ఉత్పాదక పెరుగుదలకు దోహదం చేస్తుంది

✪ సాంఘిక, అవస్థాపన మూలధనాన్ని వృద్ధి చేయడం



www.eenadupratibha.net
www.eenadupratibha.net

★ ఉత్పత్తి మూలధన నిష్పత్తి సూత్రాన్ని ప్రతిపాదించింది – బుకానన్, ఎ.జె. పొలాక్

★ ఉపాంత ఉత్పత్తి పెరుగుదలకు తక్కువ ఉపాంత మూలధనాన్ని అవసరమైన రంగాల్లో పెట్టుబడి పెట్టాలని తెలిపేది – ఉత్పత్తి మూలధన నిష్పత్తి సూత్రం *(Capital Output Ratio)*

★ సాంఘిక ఉపాంత ఉత్పాదకత సూత్రాన్ని తెలిపింది – చెనర్

★ సాంఘిక ఉపాంత ఉత్పాదకతకు సమీకరణం $SMP = \frac{V - C}{K}$

రచయిత : దాసరి రాజేందర్

www.eenadupratibha.net
www.eenadupratibha.net